నల్లగొండ
సత్యనిష్ఠ
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి
09 శుక్రవారం అక్టోబర్ 2026 పేజీలు: 3

# జీవామృతం తయారీపై విద్యార్థులకు అవగాహన



- **జీవామృతంతో భూసారం పెరుగుతుంది**

**కోదాడ - అక్టోబర్ 8 (సత్యనిష్ట)** గురువారం కోదాడ పట్టణం లో పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో సిజీఆర్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, వై ఈ ఎల్పియంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం సారధ్యం లో "జీవామృతం ".తయారీ విధానం పై విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల సాగులో జీవామృతం వాడితే భూసారం పెరుగు తుందని " సిరి ఫౌండేషన్" వ్యవస్థాపకు లు మొలుగూరి గోపయ్య (గోపి) తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, కిచెన్ గార్డెన్, బడి తోట పెంపకం గురించి సూచనలు సలహాలు, జీవామృతం తయారీ, దాని వాడకం, ఉపయోగాలు గురించి వివరించినారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయనిక వ్యవసాయం తో నేలలో సారం పూర్తిగా తగ్గిందని మళ్లీ నేల పునర్జీవం కావాలంటే జీవామృతం వాడాలన్నారు. ఇది చాలా తక్కువ ఖర్చుతో కూడు కున్నదని తక్కువ పెట్టుబడి సరి పోతుంది అన్నారు. జీవామృతం తయారీ కి కావలసిన పదార్థాలు 200 లీటర్ల నీళ్లు, 5 లీటర్ల ఆవు మూత్రం, 3 కిలోల ఆవు పేడ, 2 కిలోల పాత బెల్లం, 2 కిలోల పప్పుల పిండి, పిడికెడు పుట్ట మట్టి సరి పోతుందన్నారు. మొత్తం ఒక డ్రమ్ములో కలిపి, రెండు నుండి మూడు రోజుల పాటు ఊరనియాలనీ ఆన్నారు. ప్రతి రోజు ఉదయం రెండు నిమిషాలు సాయంత్రం రెండు నిమిషాలు కర్రతో సవ్య దిశలో కలియ తిప్పాలన్నారు. అనంతరం తయారైన జీవామృతాన్ని నీటి ద్వారా నేలకు పారించాలన్నారు. పంటల పై కూడా నేరుగా పిచి కారి చేయ వచ్చు అన్నారు. దీంతో పంట రోగ నిరోధక శక్తి పెంచు తుందన్నారు. ఇతర కూరగాయలు, పండ్ల మొక్కలు కూడా రోగ నిరోధక శక్తిని పెంచు కుంటాయన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు కూడా తమ కున్న వ్యవసాయ భూమి లో ఆర ఎకరం లో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. వ్యవసాయ భూమి లేని వారు ఇంటి ఆవరణ లో కూరగాయలు పెంచు కోవాలి అన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి ఎల్. దేవరాజు, పాఠశాల సిజీఆర్ ,వై ఈ ఎల్ పి, కిచెన్ గార్డెన్ టీం ఉపాధ్యాయులు బడుగుల సైదులు, ఎం చిన్నప్ప, వి శ్రీనివాసరావు, యంగ్ ఎర్త్ లీడర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి



- **24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్**
- **ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని కోరిన టీడీపీ**

**కోదాడ - అక్టోబర్ 8 (సత్యనిష్ట)** వ్యవ సాయానికి నిరంతరంగా 24 గంటల నాణ్య మైన విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ కోతలను వెంటనే నిలిపి వేసి ఎండి పోతున్న వరి పంటలను కాపా ఒడాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం లో కోదాడ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. వ్యవ సాయానికి అవసరమైన సమయం లో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పోవడంతో పంటలు ఎండి పోయే పరిస్థితి ఏర్పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వరి సాగు చేసిన రైతులు ఇప్పటికే సాగు ఖర్చులు పెరగడం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రస్తుతం పంటల కు కీలక మైన సమయం లో విద్యుత్ కోతలు విధించడం తో మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ధర్నా లో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. వ్యవ సాయానికి నిరంతర విద్యుత్ అందిస్తామని ప్రభుత్వం చెబు తున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో రైతులకు ఎదురవు తున్న ఇబ్బందులు భిన్నంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు.పంటలకు నీరు అందించేందు కు విద్యుత్ పై ఆధార పడుత న్న రైతులకు సరైన సమయంలో విద్యుత్ సరఫరా కాక పోవడం తో బోర్లు, వ్యవసాయ మోటార్ల ద్వారా నీటిని అందించలేక పోతున్నామని రైతులు తెలిపారు. దీంతో ఇప్పటికే సాగు చేసిన వరి పంటలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క నియోజక వర్గాల్లో వ్యవ సాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్న విధంగానే కోదాడ నియోజక వర్గం లోని రైతులకు కూడా విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా సాధ్యం కాక పోతే కనీసం పగటి పూట 12 గంటల పాటు నిరంతరాయంగా నాణ్య మైన విద్యుత్ అందించాలని కోరారు. పగటి పూట విద్యుత్ అందిస్తే రైతులు వ్యవసాయ మోటార్ల ద్వారా పంటలకు నీరు అందించు కునే అవకాశం ఉంటుందని, తద్వారా ఎండి పోతున్న పంటలను కొంత మేర కాపాడు కోవచ్చని తెలిపారు.'రైతే రాజ్యం'అని చెప్పు కునే ప్రభుత్వాలు రైతుల సమస్యలను ప్రాధాన్యంగా పరిష్క రించాల్సిన అవసరం ఉందని, సాగు చేసిన పంట చేతికి వచ్చే వరకు రైతులకు అవసరమైన విద్యుత్, సాగు నీటి సౌకర్యాలు కల్పించాలని ధర్నాలో పాల్గొన్న వారు కోరారు. విద్యుత్ కోతల కారణంగా పంటలు దెబ్బ తింటే రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్ట పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వ్యవ సాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసు కోవాలని, ముఖ్యంగా పంటలకు నీరు అందించాల్సిన సమయం లో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు. రైతుల ఇబ్బందుల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యుత్ శాఖ ఏడీ, ఏఈ లను కలిసి రైతుల సమస్యల ను వివరించారు. వ్యవ సాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని, అది సాధ్యం కాని పరిస్థితుల్లో కనీసం పగటిపూట 12 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఎండిపోతున్న వరి పంటలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ఛాతీ సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించాలి

- **థొరాసిక్ సర్జరీపై అవగాహన కలిగిస్తున్నాము**
- **యశోదా హాస్పిటల్స్ వైద్యుడు డాక్టర్ రోహన్ రెడ్డి**



**నలగొండ-అక్టోబర్ 8 (సత్య నిష్ట):** ఛాతీ భాగానికి సంబంధించిన అనేక రకాల వ్యాధులకు థొరాసిక్ సర్జరీ ద్వారా సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని యశోదా హాస్పిటల్స్, సోమాజిగూడ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. థొరాసిక్ సర్జరీ అనేది ఛాతీ భాగానికి సంబంధించిన శస్త్రచికిత్సల్లో ప్రత్యేకమైన వైద్య విభాగమని వివరించారు. ఇందులో ప్రధానంగా ఊపిరితిత్తులు, ఆహార నాళం, ఛాతీ గోడ, ఛాతీ మధ్యభాగంలోని అవయవాలకు సంబంధించిన వివిధ సమస్యలకు అవసరమైన శస్త్రచికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు. థొరాసిక్ సర్జరీకి కార్డియో-థొరాసిక్ సర్జరీతో సంబంధం ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఇది ప్రత్యేకమైన సబ్-స్పెషాలిటీగా అభివృద్ధి చెందిందని డాక్టర్ రోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పాటు ఛాతీకి సంబంధించిన ఇతర సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ఎంతో ముఖ్యమని ఆయన సూచించారు. వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించి, అవసరమైన పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని తొలిదశలో గుర్తించి మెరుగైన చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని, అనుమానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు నిపుణులైన వైద్యులను సంప్రదించాలని డాక్టర్ రోహన్ రెడ్డి సూచించారు.

## రేణు కేర్ ఫౌండేషన్, ప్రజా సేవే లక్ష్యం



కోదాడ - అక్టోబర్ 8 (సత్యనిష్ఠ) సాధ్యమైనంత వరకు ప్రజలకు మంచి చేయాలని ఆలోచనతో రత్నవరం గ్రామ పశు వైద్యశాలలో రేణుక కేర్ ఫౌండేషన్ ద్వారా 17,000 వ్యయంతో పనులు చేయడం జరిగింది. కొత్త టెక్సమో మోటర్ కొని ట్యాంక్ కట్టించి పెయింటింగ్ వేసి పైపు లైన్లు వేయించి వైద్యశాల బాత్రూం లోకి వాటర్ వచ్చే విధంగా , పశువులు తాగటానికి నీళ్లు వచ్చే విధంగా వాటర్ సదుపాయాన్ని కల్పించారు. అదే విధంగా వైద్యశాల చుట్టూ పారి గోడ వలె గ్రీన్ మ్యాటను అమరచడం జరిగింది. మరియు వైద్యశాల చుట్టూ పేరుక పోయిన చెత్త, చెదారాన్ని క్లీన్ చేయించారు. ఈ యొక్క పనులు చేయడానికి ముఖ్య ఉద్దేశం మన గ్రామ అభివృద్ధి కోసం మరియు డాక్టర్ వైద్యం చేశక మరియు అన్నం తినటానికి ముందు చేతులు శుభ్రం చేసు కోవడం కోసం మరియు పశువుల దాహం తీర్చడం కోసం ముఖ్యంగా మతిస్థితం లేనివారు, బిక్షటనకు వచ్చేవాళ్లు, కత్తి సాన(వివిధ వృత్తి పనులు చేసుకునేవారు గ్రామానికి వచ్చినప్పుడు సేద తీర్చుకోవడానికి )పట్టేవాళ్ళు గ్రామం లోకి వచ్చే పేదవాళ్ళకి ప్రత్యేక వసతి గృహంగా ఉంటుంది అనే ఉద్దేశంతో ఈ పనులు చేయడం జరిగింది.

# మర్రిగూడలో కాంగ్రెస్ నిరసన ర్యాలీ: సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామాకు డిమాండ్

**మర్రిగూడ-సత్యనిష్ఠ :** కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహారశైలిని నిరసిస్తూ, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలతో మండల కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం



ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టులను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఇ సి ) జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెల్పి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. మండల అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజల ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలను, నిర్బంధాలను కాంగ్రెస్ సహించదని స్పష్టం చేశారు. ఈ నిరసన వల్ల రహదారిపై వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడగా, పోలీసులు చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

**షేక్ చాంద్ మియా**

**సత్య నిష్ఠ ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి:** కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్ చాందు మియా అన్నారు గురువారం మండల పరిధిలోని కేతావారిగూడెమ్ గ్రామం లో 33 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ చేసి అనంతరం మాట్లడుతూ పేద లకు అభివృద్ధి కి నిరంతరం పాటు పడే ఏకైక పార్టీ అని అన్నారు పౌరసరఫరాల శాఖ మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు శ్రీ కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు 33 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 70 కుటుంబాలకు ఇండ్లు మంజూరైనాయి అని ఈరోజు33 మంది లబ్ధిదారులకు పట్టాలు



అందజేయడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఇంకా మిగిలిన 37 కుటుంబాలకు అతి త్వరలో పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుంది ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకమ్మ గారు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కీత సోమయ్య గారు, ఉప సర్పంచ్ చిత్తలూరు వీరస్వామి గారు, వార్డు సభ్యులు బందారు సైదులు గారు, బందారు అంజయ్య గారు, గుండు అజయ్ గారు, ఎస్కే సఫియా మీరా గారు, గూడెపు వెంకటేశ్వర్లు గారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి. కృష్ణమూర్తి గారు, మేళ్లచెరువు రామ్మూర్తి గారు, కీత రామనాథం గారు, బొల్లెపల్లి సైదులు గారు, ఎస్కే మీరా గారు,బందారు హుస్సేన్ గారు, కాట్రేవుల వెంకటేశ్వర్లు గారు ఎస్ కే కాశిమ్ గారు ఎస్ కే జానీ గారు కీత అంజయ్య గారు, కడప అంజయ్య గారు, నకిరెకంటి నాగయ్య, గారు,బందారు చిన్న హుస్సేన్ గారు, బందారు నరసింహారావు గారు, పిడమర్తి వెంకటనర్సయ్య గారు,యూత్ నాయకులు గుండెపంగు నరేష్ గారు, కడప విక్కీ గారు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ అజీమ్ జన్మదిన వేడుకలు



కోదాడ - అక్టోబర్ 8 (సత్యనిష్ఠ) కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్ జన్మదిన వేడుకల ను నడిగూడెం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు గుండు మహేందర్ ప్రసాద్ ఆధ్వర్యం లో జరిగిన ఈ వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని అబ్దుల్ అజీమ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నడిగూడెం మండల కేంద్రం సర్పంచ్ దున్న శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పగిళ్ల ఉపేందర్, ఉప సర్పంచ్ నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకు 'అమ్మ' చైతన్య మేలుకొలుపు
# బతుకమ్మ గీతం విడుదల

- **ప్రముఖ జర్నలిస్టు గడగోజు రవీంద్ర చారి**

**నకిరేకల్ -అక్టోబర్ 8(సత్యనిష్ఠ):** బతుకమ్మ పండుగను కేవలం సంస్కృతి, సంప్రదాయాలకే పరిమితం చేయకుండా సమాజంలో చైతన్యం నింపే సందేశాలతో "బతుకు 'అమ్మ' -- చైతన్య మేలుకొలుపు బతుకమ్మ గీతం"లను ప్రముఖ జర్నలిస్టు గడగోజు రవీంద్రాచారి రచించారు. "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో..." అనే పల్లవితో సాగిన ఈ గీతంలో ఆడబిడ్డను



గర్భంలోనే కాపాడడం, బాల్య వివాహాలను అరికట్టడం, బాలికలకు విద్య, ఆత్మగౌరవం, సమాన హక్కులు కల్పించడం, వరకట్నం, మహిళలపై హింస, లైంగిక వేధింపులు, సైబర్



నేరాలు, ర్యాగింగ్ వంటి సామాజిక సమస్యలను నిర్మూలించాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రకృతి పరిరక్షణ, చెరువులు--చేనుల సంరక్షణ, తెలంగాణ సంస్కృతి వైభవం, బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని గీతంలో హృద్యంగా ప్రతిబింబించారు. ఆడబిడ్డ నవ్వే ఇంటి పండుగ, ఆమె స్వేచ్ఛే సమాజ అభివృద్ధికి బాట అని సందేశాన్ని ఈ గీతం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ గీతంలోని సందేశాలను ఆచరిస్తూ మహిళల గౌరవం, భద్రత, సమానత్వం కోసం కృషి చేయాలని రచయిత గడగోజు రవీంద్రాచారి పిలుపునిచ్చారు.

## జిల్లా కలెక్టర్ నల్లగొండకి నమస్కరించి వ్రాయు విన్నపము ఏమనగా

**నల్లగొండ-అక్టోబర్ 8 (సత్యనిష్ఠ):** మాపై వేరే వారు పెట్టిన తప్పుడు ఫిర్యాదు నిమిత్తం ఎటువంటి విచారణ చేయకుండా అకారణంగా నాభర్తను స్టేషన్ లో నిర్బంధించి, ఫోన్ లాక్కొని ఇబ్బందులకు గురిచేస్తున్న విషయమై మాపై తప్పుడు ఫిర్యాదులు ఇచ్చిన వారిపై వీరికి సహకరిస్తున్న స్టేషన్ SI గారిపై చర్యలు తీసుకొనుట గురించి దరఖాస్తు ఆర్యా!

పై విషయమును పురస్కరించుకొని తమరికి తెలియజేయు మనవి ఏమనగా నేను అనగా ఒంటేపాక గౌతమి భర్త నాగరాజు, కులం: ఎస్ సి-మాదిగ, వృత్తి:గృహిణి, గ్రామం: ఔరవాణి, మండలం: నార్కెట్ పల్లి, జిల్లా: నల్గొండకు చెందిన వాస్తవ్యురాలిని. మేము ఔరవాణి లో మాకు గల ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుకున్నాము. ఇట్టి ఇంటి నిర్మాణం మొదలు పెట్టిన దగ్గర నుండి మా ఇంటి ప్రక్కన గల ఇల్లు కలిగిన వ్యక్తి ముప్పిడి లింగాలు అనే వ్యక్తి, అతని భార్య ముప్పిడి భారతమ్మ, వారి నలుగురు పిల్లలు అందరూ కలిసి మా ఇంటి నిర్మాణాని ఆది నుంచే ఇబ్బం దులు కలగజేస్తూ వస్తున్నారు. కానీ ఇటీవల మా ఇంటికి అద్దాలు పెడుతు ఒటే పెట్టనీయకుండా పైన తెలిపిన సదరు వ్యక్తి మరియు వారి కుటుంబ సభ్యుల పేర పలు తప్పుడు ఫిర్యాదులు నాభర్తపై స్థానిక నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఇచ్చినారు. ఇట్టి విషయమై నాభర్త కూడా మా ఇంటి నిర్మాణం మొదలు పెట్టిన దగ్గర నుండి వారు మమ్మల్నీ ఇబ్బందులకు గురిచేస్తున్న విషయాలను ఎస్ఐకి వివరించినా వినకుండా ఏటువంటి క్షేత్ర స్థాయి పరిశీలన చేయకుండా వారి పక్షాన వత్తాసు పలుకుతూ నాభర్తను స్టేషన్ కు న్యాయం చేస్తాను అని అని ఉదయం 9-00 గంటలకు పిలిచి మధ్యాహ్నం 1-00 గంట వరకు అల్పాహారానికి కాని, ముత్ర విసర్జనకు కూడా పోనీయకుండా అవతలి వ్యక్తి వారి ఇష్టానుసారంగా వ్రాసుకున్న కాగితంపై నాభర్తను బెదిరించి, భయ భ్రాంతులకు గురిచేసి నాభర్త చేత అట్టి కాగితంపై సంతాకాలు పెట్టించుకొని నాభర్తను వదిలిపెట్టినారు.కావున తమరు మాయందు దయవుంచి పై విషయంలో తమరు జోక్యం చేసుకొని నాభర్తను, మమ్మల్నీ ఇబ్బందులకు గురిచేస్తున్న సదరు వ్యక్తులైన ముప్పిడి లింగాలు, ఇతాని భార్య ముప్పిడి భారతమ్మ, వీరికి సహకరిస్తున్న నార్కెట్ పల్లి SI గారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేస్తారని తమరిని వేడుకుంటు న్నాము అతని అడ్రస్: ముప్పిడి లింగాలు,సెల్:8179564723 ఇట్లు,తమవిదేయురాలు(ఒంటేపాక గౌతమి భర్త నాగరాజు), గ్రామం:ఔరవాణి, మండలం: నార్కెట్పల్లి, జిల్లా:నల్గొండ,సెల్: 8498987804.

## ఆళ్ల భాగ్యరాజ్ లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరనిది
### సీతన్న మిత్రమండలి ఆధ్వర్యంలో ఒక లక్ష 50వేలు అందజేత



**కోదాడ - అక్టోబర్ 8 (సత్యనిష్ఠ)** ఆళ్ల భాగ్యరాజ్ లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరనిది అని పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలో పారా సీతన్న మిత్రమండలి ఆధ్వర్యం లో భాగ్యరాజ్ ప్రధమ వర్ధంతి సందర్భంగా పట్టణం లోని పబ్లిక్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య తో కలిసి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మిత్ర మండలి ఆధ్వర్యం లో సేకరించిన ఒక లక్ష 50 వేల రూపాయలను భాగ్యరాజ్ కుటుంబ సభ్యుల కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ యువజన కాంగ్రెస్, సోషల్ మీడియా విభాగాల్లో అంకిత భావంతో విశిష్ట సేవలందించి కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత తో పని చేసిన భాగ్యరాజ్ సేవలు చిరస్మర ణీయమని ఆయన సేవలను కొనియాడారు. వారి కుటుంబాని కి పారా సీతన్న మిత్ర మండలి అండగా నిలవడం అభినంద నీయ మన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు బాల్ రెడ్డి, సైదా నాయక్, వీరారెడ్డి, కొండల్ రెడ్డి, స్టాలిన్, కట్టే బోయిన శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, గుండెల సూర్య నారాయణ, యాకూబ్, వేముల వెంకటేశ్వర్లు, పిడతల శ్రీను, చింతల పాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పట్టాలు పంపిణీ చేసిన సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ అజీమ్



**జాన్ పహాడ్ (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్):** పాలకీడు మండలం ఎల్లాపురం గ్రామంలో పూరిగుడిసలకి ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేయడం జరిగింది పాలకీడు మండలం యల్లాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ షేక్ అజీమ్ పత్రాలు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవిచంద్రన్, వార్డు సభ్యులు ఖయ్యూం భాయ్, శేఖర్, రమేష్, అజీజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చలసాని రాజీవ్



**నేరేడుచర్ల (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్):** హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని నేరేడుచర్ల నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చలసాని రాజీవ్ నియమితులయ్యారు. భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఆయనకు ఈ బాధ్యతలు దక్కాయని పేర్కొంటూ పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న చలసాని స్పందన రాజీవ్‌కు పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ పరిధిలో రైతులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారు నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని కోరారు. చైర్మన్‌గా ఆయన పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ పలువురు అభినందనలు తెలిపారు.